కథానిక

మబ్బుతెరలు

సేనానికి వయసొచ్చింది.

వచ్చీవయసులో విచ్చిపువ్వు వాసనలా చదువొచ్చింది

ఆతనికొచ్చిన చదువులో మంచుముక్క చల్లదనంవుంది

మెల్లదనంవుంది.

తెల్లదనం వుంది.

ఎఱుపుకో పోవడం వుంది.

చదువుపుటలున్న రోజుల్లో చలికాలం రాత్రి దీపం పెట్టుకొని కూర్చున్నాడు.

దీపంచుట్టూ పురుగులు తిరుగుతుంటే చదువుపూని చూస్తున్నాడు.

దీపంవెలుగులో ఆలోచన తోరణాలు-

మనసును దగ్ధంచేసే చిదుగుల్లాంటి ఆలోచనలు.

చెదిరిపోయింది క్రాపు

అర్థంగావటంలేదు గ్రూప్

'విశ్వం అలా ఎందుకన్నాడు ?'

'రాజ్యంలో అందంలేదా ?'

'తనెట్లా మోసపోయాడు ?'

'ఆ ఋణాన్ని, కండ్లను తనెలా మరువగిలడు ?'

'మరువలేడు - మరువలేడు.'

ఇంగ్లీషులో ఏదో అట్టుకున్నాడు.

క్రాపులోంచి హీరాయిల్ వాసనకొట్టింది.

వస్తున్న హీరాయిల్ వాసనకు వణుకు పుట్టింది సేనానికి.

ఆలోచనల్లో ఆ రోజుకు దీపం తగ్గించాడు.

దీపంచుట్టూ తిరుగుతున్న పురుగులు తగ్గలేదు

ముద్దు పేర్లతో తల్లి పిలుస్తుంది.

చదుకొని వింటున్నాడు.

"ఏమిటి- ఏమిటి ?" చివరికి గట్టిగా అరిచాడు.

"హరి - ఏమిట్రా ఆకోపం?"

'కోపం?' ఏదీ! ఎక్కడ?' లేచి కూర్చున్నాడు.

"ఏంటమ్మా?" నెమ్మదిగా అన్నాడు తరువాత.

'తెల్లారి బావదగ్గరి కెళ్తావా?"

బోధపడలేదు.

తెల్లబోయి మెల్లగా అన్నాడు- "ఎవరు"?

'ఎవరేంట్రా బావదగ్గరికెళ్తావా అనడిగితే?'

"బావ - వెళ్ళను వెళ్ళను-"

"ఏం - అదివారమేగా?"

'అయితేమాత్రం బావదగ్గరికెళ్ళాల్నా? ప్రతీ ఆదివారం ఆ బావకు కేటాయించా?'

మళ్ళీ స్వాధీనంలోకి వచ్చాడు

'చదువుకోవాలి- వెళ్ళను."

ఆమె వెళ్ళిపోయింది విసుక్కుంటూ.

'పైకాదు ఆలోచనలకు'

పడుకున్నాడు

నిద్ర పట్టలేదు.

'ఇంకా ఎన్నాళ్ళీ సమస్య వివస్త్రపెకూర్చుంటుంది? ఆ రోజుకు అదొక్కటే పెద్దప్రశ్న.

తన కలాంటి ప్రశ్న తట్టటం గొప్పనుకొని నిద్రపోయాడు.

. 'అనుభవ లింకా ఎన్నాళ్ళు శాశ్వతమౌతాయి? తెల్లవారిలేచి మరో ప్రశ్న వేసుకున్నాడు.

హాస్పిటల్‌లో పరీక్ష చేయించుకునేందుకు సిద్ధంగావున్న రోగిలా నీల్చాడు.

దారి వెతుక్కుని ముఖం కడుక్కున్నాడు.

లవందడు వాసన కొడ్తుంది ముఖం.

అద్దంముందు గంటసేపు నిల్చున్నాడు.

ఆ తరువాత రెండు ఉత్తరాలు వ్రాశాడు.

ఒకటికి రాజ్యానికి - మరొకటి విశ్వానికి.

విశ్వం ఉత్తరంలో యిలా వుంది.

—'ముక్కుతో మాట్లాడిన నీ మాటలు నిజంకావు. రాజ్యం అందమైనది. అజంతా సుందరి. నా మాటలో ఒక భాగం. ఆమె అందాన్ని పరీక్షించడంలో నీకు దృష్టిలోపం వుంది అయినా నేను నీ మాటల్ని మనసులో పెట్టుకోలేదు, ఆమె కండ్ల మెరుపుల్ని గుర్తించడానికి నా కండ్లే కావలసింది. ఇంకే కండ్లు ఆమె అందాన్ని పొగడవు. నువ్వన్న మాటలు ఎప్పుడో మురికికొట్టుకున్నాయి.—" తరువాత రాజ్యం ఉత్తరం - అందులో ఇలా వుంది.

—"మనిద్దరి మధ్య ఏదో జరగకూడనిదే జరుగుతుంది. గుండె బరువు మోయలేనంతగా అయింది. ఈ బరువు ఎలా తగ్గుతుందో అర్థం కావటంలేదు, ఏతో మాట్లాడాలని వుంది. నువ్వు కనిపిస్తే బాగుంటుంది."

వ్రాసిన రెండు ఉత్తరాల్ని పోస్టుచేశాడు, పోస్టు చేసిన ఉత్తరాల గురించి ఆలోచించ లేదు

దీపం పెట్టుకుని పుస్తకం చదవలేదు.

నాలుగు రోజులు నిద్రపోకూ గడిపాడు.

ఉద్యోగం కోసం ఎదురుచూసే నిరుద్యోగి లా ఎదురుచూశాడు ఆ నాలుగు రోజులు.

కానీ రాజ్యం జవాబివ్వలేదు.

అందమైన కండ్ల రాజ్యం రాలేదు.

వయసుకు కంపర మొచ్చింది.

మనసు స్వాధీనం తప్పింది.

అన్నీ ప్రశ్నలే ఎదురయ్యాయి. దీపం పెలిగించకుండా కూర్చున్నాడు.

చీకట్లో ఏదీ కనిపించటంలేదు.

పురుగేదో అప్పుడప్పుడు ముఖాన్నికొడ్తుంది.

తలక్రింద చేతులు పెట్టుకున్నాడు.

తండ్రి పూర్తి పేరుతో పిల్చాడు.

ఈహించుకుంటూ ఐదులు పలికాడు

'రెపెన్యూలో' పేకనీవుంది - గట్టి రిక మెండేషన్ పట్టుకొస్తా - చేస్తావా ?"

"ఏమిటి-?"

"ఉద్యోగం-"

"పరీక్ష-?'

"మళ్ళీ హార్టి కిడ్నుపుగాని-"

'ఉద్యోగం, పరీక్ష ప్రేమ-'

'మెదడు అనలేషన్‌కు పనికొచ్చే వస్తువులు-' అనుకున్నాడు తండ్రి ముందే.

"ఏ మంటావు ?"

" . ..."

"చెప్పరా-?"

"చేయను-"

మూటిగా చెప్పాడు.

విచిత్రంగా చూసి వెళ్ళిపోయాడు తండ్రి.

"ఆ వాగేదేదో అర్థమయ్యేట్లు వాగరాదు-" తండ్రి అరిచాడు

'తను వాగుతున్నాడా ?'

సేనానికి కండ్లనీరు పర్యంతమైంది.

ఇదికూడా అతనికి క్రొత్తే. ఇంతకు ముందెన్నడూ అతను వాగలేదు.

చిన్నతనంలో ఎప్పుడైనా వాగితే తల్లి చెప్పివుండవలసింది - 'వాగకు వెధవని-.'

'త నిప్పుడు లావుపాటి పుస్తకాలు చదువుతున్నాడు-'

ఆరోజుల్లో తల్లి చెప్పింది, యీ వయసులో తండ్రి చెప్తున్నాడు.

అతడు వాగుతున్నాడని—

'తను నిజంగా వాగుతున్నాడా'

ఆ రోజు రాత్రి వివశుడు అర్థంకాకముందే నిద్ర పట్టింది సేనానికి.

వారంరోజులదాకా యింట్లోంచి కదల్లేదు.

గదిని వదల్లేదు-

పుస్తకాలు ముట్టలేదు-

బడియాతట్టలేదు-

రాజ్యంపెండ్లి అయిపోయిందన్నారుయింట్లో

బలహీనత,బరువు ఎక్కువైంది సేనానిలో.

ఎన్నోరోజులతరువాతఒకరోజుసాయంత్రం షికారుకని బైటికొచ్చాడు.

రాజ్యం యింజనీరుతో కలసి వెళ్ళిపోయిందని విన్నాడు

వినకూడదనుకున్న విషయాలు వింటున్నాడు సేనాని.

విచారపడ లేదతను.

సంతోషంగా వుండాలనుకున్నాడు.

కాని ఆ కండ్లు పుస్తకంలో అచ్చు—

నిద్రలో కల -

కలవరపాటు -

కించపడ్డాడు సంవత్సరం.

క్రొత్త సంవత్సరం మొదట్లో - "ఏమం టావు?" అని కదిలించాడు తండ్రి.

"అనేదేముంది ? అనలేమనాలి ?"

"సావిత్రి నీకు యిష్టమేగా -!"

"ఎవరుః సావిత్రాః? మాఁవయ్యకూతురు"

బుద్ధిలేని రోజుల్లో ఆడుకున్నాడు కలిసి - అయినా యిప్పటికీ జ్ఞాపకమే సావిత్రి అతనికి.

"నాకిష్టంలేదు -"

"ఎందుకిష్టంలేదు. అందం తక్కువనా, నాజూగా లేదనా - దేంట్లో తక్కువ సావిత్రి ? తప్పుడు-" అరిచింది తల్లి,

"ఒప్పుకోను-" రెట్టింపు గొంతుకతో అరిచాడు సేనాని. అమ్మకు అన్న అవుతాడని, నయాపైస కట్నం లేకుండా చేసుకోమని రికార్డు-

'ఇది మరీ అశ్వర్థు-!' అనుకున్నాడు సేనాని.

ఆ రాత్రి దీపంలేకుండా నిద్రపోయాడు సేనాని.

విద్రవట్టింది-

ఆ పట్టిన కాసేపు కల-

కలలో ఆ కండ్లు-

కలవరింపు-

కలవరపాటు-

కలతపడ్డాడు లేచికూర్చొని, నిద్రమేల్కొని మరోనాడు రైలీలో వ్రాసుకున్నాడు—

—'గుండెల్లో అగ్నికణం రగిలింది. కొనసాగని ప్రయత్నం వెనక రాజ్యం మంద మందంగా అడుగుల చప్పుడు - కండ్ల మెరుపులు."

మరునాడు మేనమామ దిగాడు - వెంట సావిత్రి కూడా వచ్చింది.

బుద్ధిలేని రోజుల తరువాత. మళ్ళీ అదే మొదటిసారి చూడటం సావిత్రిని.

అందంగానే వుంది.

నాజూగ్గానే వుంది.

కాని, ఆ కండ్లు—? మామూలుగానే వున్నాయి.

తనకు కావలసిన కండ్లు కావనుకున్నాడు సేనాని సావిత్రిని చూచిన తరువాత.

రావాలనే ఆలస్యంగా వచ్చాడారాత్రి యింటికి.

సావిత్రి మేలుకునే వుంది.

మెలకువతోనే వుంది సావిత్రి.

గదిలో ఉంది. పడకకుర్చీలో పడుకుంది - చేతిలో సేనాని చదివేపుస్తకంతో—

ఎల్లిటూరి సావిత్రిది కోలముఖం-

నుదురు, చెంపలు సింహద్వారాలోగ్యంతో వెలుగుతున్నాయి.

"అన్నానికి రా బావా-"

"ఆకలిగాలేదు-"

సావిత్రికి వినిపించింది. అయినా కదల్లేదు,

"నువ్వెళ్లు -"

" .. .."

"నాకిలాంటివి నచ్చవు"

..... ."

"తప్పు పీదికాదు - నాన్నది -"

"తినవా -?"

"ఆకలిగాలేదు ..నువ్వెళ్ళు .."

సావిత్రి వెళ్ళిపోయింది.

సేనాని నిట్టూర్చాడు,

ఆ రాత్రి సేనానికి మళ్ళీ కలొచ్చింది,

రాజ్యం రాలేదు.

కలలో ఆ కండ్లు కనిపించలేదు.

చెంపలు - నుదురు - గడ్డం - సావిత్రివి.

సావిత్రి కనిపించింది.

సావిత్రి కండ్లు కనిపించాయి,

మెలకువ వచ్చింది -

నిద్రపట్టలేదు.

మెదడు వేడెక్కింది.

సావిత్రిది అపురూపమైన సౌందర్య మనుకున్నాడు - కండ్లు తప్ప.

ఆ మరునాడు తెలిసింది-రాజ్యానికిపిల్లాడని.

సేనాని మనసు వికలమైంది.

'రాజ్యం తన తెందు కింకా జ్ఞాపకముందిః'

'తన చాయలో బ్రతకటానికి హక్కులేని రాజ్యం తన తెందుకు ?'

'తనెందుకు సుఖపడకూడదు ?'

'సావిత్రిని ఎందుకు పెండ్లాడ కూడదుః'

సావిత్రినే కాదు - ఎవరినైనా చేసుకో గలడు తను -

సేనాని ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాడు,

ఒక రాత్రి అన్నం తింటూ అన్నాడు.

'సావిత్రిని చేసుకుంటా'నని-

అందరూ చకితులయ్యారు.

రాంబూరం పట్టుకొచ్చింది ఆరాత్రిసావిత్రి.

పుస్తకం పేజీలు తిరిగేస్తున్నాడు సేనాని

ఆకుపచ్చ చీర కట్టుకుంది-

గులాబి రంగు రవిక వేసుకుంది.

చూసీ చూడనట్లు ఊహించుకున్నా డతను-

"పేం పుస్తక మసి "

సేనాని తలెత్తి చూశాడు-

ఆకండ్లు-సావిత్రివి. అర్థంగాని వెలుగులున్నాయి అందులో.

"మైదానం-" అన్నాడు.

"ఎవరు వ్రాసింది ?"

"వలం-'

అర్థం కానట్లు చూసింది సావిత్రి.

"తెలుసా -?" అడిగాడు.

తలూపింది తెలియదని-

'అవును! చలంఎవరో సావిత్రి కేంతెలుసు. సావిత్రికి కరవ్ తెలుసు' అనుకున్నాడు.

తాంబూలం యిచ్చింది సావిత్రి

వేసుకున్నాడు.

దిగ్భ్రాంతితో చూస్తుందింకా అతన్ని.

"నిన్ను చేసుకోను"

నవ్వింది సావిత్రి-

ఎందుకో మనశ్శాంతి కలిగింది సేనానికి.

రాజ్యం కండ్లు సావిత్రిలో మెరిశాయి.

ఆరోజు రాత్రే పాత రైలీలో ఒక పేజీ చింపేశాడు సేనాని.

రెండేండ్ల తరువాత ఒకనాడు రాజ్యంఅన్న కనిపించాడు సేనానికి అప్పటికి సేనానికి ఒక పిల్లాడు పుట్టి పోయాడు రాజ్యం గురించి ఆడగాలనుకున్నాడు. ధైర్యం చాలక మానుకున్నాడు

ఇంటికొచ్చిన తరువాత తల్లి చెప్పింది

'రాజ్యానికి మూడోకాన్పు- పిల్ల పుట్టి పోయిందట. పిల్లతోపాటు తల్లికూడా—'

సేనాని కండ్లు మూతలుపడ్డాయి

గుండె జారింది.

ఆ రాత్రి నిద్రపట్టలేదు సేనానికి మళ్ళీ.

పట్టిన కాసేపు కల, కలవరింత-

రాజ్యం కండ్ల మెరుపులు -

జీవితంలో ఆపొక్కటే అతను మరచి పోలేదు.

దీపం చుట్టూ పురుగులు ఎప్పటిలాగా తిరుగుతున్నాయి

అసలు కథ యిక్కడినుంచి ప్రారంభమైందని యింకా ఆ మైకంలో అతనికి తట్టనే లేదు.

"ఆ వాగేదేదో అర్థమయ్యేట్లు వాగరాదు-" తండ్రి అరిచాడు

'తను వాగుతున్నాడా ?'

సేనానికి కండ్లనీరు పర్యంతమైంది.

ఇదికూడా అతనికి క్రొత్తే. ఇంతకు ముందెన్నడూ అతను వాగలేదు.

చిన్నతనంలో ఎప్పుడైనా వాగితే తల్లి చెప్పివుండవలసింది - 'వాగకు వెధవని-.'

'త నిప్పుడు లావుపాటి పుస్తకాలు చదువుతున్నాడు-'

ఆరోజుల్లో తల్లి చెప్పింది, యీ వయసులో తండ్రి చెప్తున్నాడు.

అతడు వాగుతున్నాడని—

'తను నిజంగా వాగుతున్నాడా'

ఆ రోజు రాత్రి వివశుడు అర్థంకాకముందే నిద్ర పట్టింది సేనానికి.

వారంరోజులదాకా యింట్లోంచి కదల్లేదు.

గదిని వదల్లేదు-

పుస్తకాలు ముట్టలేదు-

బడియాతట్టలేదు-

రాజ్యంపెండ్లి అయిపోయిందన్నారుయింట్లో

బలహీనత,బరువు ఎక్కువైంది సేనానిలో.

ఎన్నోరోజులతరువాతఒకరోజుసాయంత్రం షికారుకని బైటికొచ్చాడు.

రాజ్యం యింజనీరుతో కలసి వెళ్ళిపోయిందని విన్నాడు

వినకూడదనుకున్న విషయాలు వింటున్నాడు సేనాని.

విచారపడ లేదతను.

సంతోషంగా వుండాలనుకున్నాడు.

కాని ఆ కండ్లు పుస్తకంలో అచ్చు—

నిద్రలో కల -

కలవరపాటు -

కించపడ్డాడు సంవత్సరం.

క్రొత్త సంవత్సరం మొదట్లో - "ఏమం టావు?" అని కదిలించాడు తండ్రి.

"అనేదేముంది ? అనలేమనాలి ?"

"సావిత్రి నీకు యిష్టమేగా -!"

"ఎవరుః సావిత్రాః? మాఁవయ్యకూతురు"

బుద్ధిలేని రోజుల్లో ఆడుకున్నాడు కలిసి - అయినా యిప్పటికీ జ్ఞాపకమే సావిత్రి అతనికి.

"నాకిష్టంలేదు -"

"ఎందుకిష్టంలేదు. అందం తక్కువనా, నాజూగా లేదనా - దేంట్లో తక్కువ సావిత్రి ? తప్పుడు-" అరిచింది తల్లి,

"ఒప్పుకోను-" రెట్టింపు గొంతుకతో అరిచాడు సేనాని. అమ్మకు అన్న అవుతాడని, నయాపైస కట్నం లేకుండా చేసుకోమని రికార్డు-

'ఇది మరీ అశ్వర్థు-!' అనుకున్నాడు సేనాని.

ఆ రాత్రి దీపంలేకుండా నిద్రపోయాడు సేనాని.

విద్రవట్టింది-

ఆ పట్టిన కాసేపు కల-

కలలో ఆ కండ్లు-

కలవరింపు-

కలవరపాటు-

కలతపడ్డాడు లేచికూర్చొని, నిద్రమేల్కొని మరోనాడు రైలీలో వ్రాసుకున్నాడు—

—'గుండెల్లో అగ్నికణం రగిలింది. కొనసాగని ప్రయత్నం వెనక రాజ్యం మంద మందంగా అడుగుల చప్పుడు - కండ్ల మెరుపులు."

మరునాడు మేనమామ దిగాడు - వెంట సావిత్రి కూడా వచ్చింది.

బుద్ధిలేని రోజుల తరువాత. మళ్ళీ అదే మొదటిసారి చూడటం సావిత్రిని.

అందంగానే వుంది.

నాజూగ్గానే వుంది.

కాని, ఆ కండ్లు—? మామూలుగానే వున్నాయి.

తనకు కావలసిన కండ్లు కావనుకున్నాడు సేనాని సావిత్రిని చూచిన తరువాత.

రావాలనే ఆలస్యంగా వచ్చాడారాత్రి యింటికి.

సావిత్రి మేలుకునే వుంది.

మెలకువతోనే వుంది సావిత్రి.

గదిలో ఉంది. పడకకుర్చీలో పడుకుంది - చేతిలో సేనాని చదివేపుస్తకంతో—

ఎల్లిటూరి సావిత్రిది కోలముఖం-

నుదురు, చెంపలు సింహద్వారాలోగ్యంతో వెలుగుతున్నాయి.

"అన్నానికి రా బావా-"

"ఆకలిగాలేదు-"

సావిత్రికి వినిపించింది. అయినా కదల్లేదు,

"నువ్వెళ్లు -"

" .. .."

"నాకిలాంటివి నచ్చవు"

..... ."

"తప్పు పీదికాదు - నాన్నది -"

"తినవా -?"

"ఆకలిగాలేదు ..నువ్వెళ్ళు .."

సావిత్రి వెళ్ళిపోయింది.

సేనాని నిట్టూర్చాడు,

ఆ రాత్రి సేనానికి మళ్ళీ కలొచ్చింది,

రాజ్యం రాలేదు.

కలలో ఆ కండ్లు కనిపించలేదు.

చెంపలు - నుదురు - గడ్డం - సావిత్రివి.

సావిత్రి కనిపించింది.

సావిత్రి కండ్లు కనిపించాయి,

మెలకువ వచ్చింది -

నిద్రపట్టలేదు.

మెదడు వేడెక్కింది.

సావిత్రిది అపురూపమైన సౌందర్య మనుకున్నాడు - కండ్లు తప్ప.

ఆ మరునాడు తెలిసింది-రాజ్యానికిపిల్లాడని.

సేనాని మనసు వికలమైంది.

'రాజ్యం తన తెందు కింకా జ్ఞాపకముందిః'

'తన చాయలో బ్రతకటానికి హక్కులేని రాజ్యం తన తెందుకు ?'

'తనెందుకు సుఖపడకూడదు ?'

'సావిత్రిని ఎందుకు పెండ్లాడ కూడదుః'

సావిత్రినే కాదు - ఎవరినైనా చేసుకో గలడు తను -

సేనాని ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాడు,

ఒక రాత్రి అన్నం తింటూ అన్నాడు.

'సావిత్రిని చేసుకుంటా'నని-

అందరూ చకితులయ్యారు.

రాంబూరం పట్టుకొచ్చింది ఆరాత్రిసావిత్రి.

పుస్తకం పేజీలు తిరిగేస్తున్నాడు సేనాని

ఆకుపచ్చ చీర కట్టుకుంది-

గులాబి రంగు రవిక వేసుకుంది.

చూసీ చూడనట్లు ఊహించుకున్నా డతను-

"పేం పుస్తక మసి "

సేనాని తలెత్తి చూశాడు-

ఆకండ్లు-సావిత్రివి. అర్థంగాని వెలుగులున్నాయి అందులో.

"మైదానం-" అన్నాడు.

"ఎవరు వ్రాసింది ?"

"వలం-'

అర్థం కానట్లు చూసింది సావిత్రి.

"తెలుసా -?" అడిగాడు.

తలూపింది తెలియదని-

'అవును! చలంఎవరో సావిత్రి కేంతెలుసు. సావిత్రికి కరవ్ తెలుసు' అనుకున్నాడు.

తాంబూలం యిచ్చింది సావిత్రి

వేసుకున్నాడు.

దిగ్భ్రాంతితో చూస్తుందింకా అతన్ని.

"నిన్ను చేసుకోను"

నవ్వింది సావిత్రి-

ఎందుకో మనశ్శాంతి కలిగింది సేనానికి.

రాజ్యం కండ్లు సావిత్రిలో మెరిశాయి.

ఆరోజు రాత్రే పాత రైలీలో ఒక పేజీ చింపేశాడు సేనాని.

రెండేండ్ల తరువాత ఒకనాడు రాజ్యంఅన్న కనిపించాడు సేనానికి అప్పటికి సేనానికి ఒక పిల్లాడు పుట్టి పోయాడు రాజ్యం గురించి ఆడగాలనుకున్నాడు. ధైర్యం చాలక మానుకున్నాడు

ఇంటికొచ్చిన తరువాత తల్లి చెప్పింది

'రాజ్యానికి మూడోకాన్పు- పిల్ల పుట్టి పోయిందట. పిల్లతోపాటు తల్లికూడా—'

సేనాని కండ్లు మూతలుపడ్డాయి

గుండె జారింది.

ఆ రాత్రి నిద్రపట్టలేదు సేనానికి మళ్ళీ.

"అజీజ్"

జీర సేనానికి ఆ మరునాడంతా.

దీపం ముందు పుస్తకం వేసుకున్నాడు.

పుస్తకం ముందు దీపం పెట్టుకున్నాడు.

అక్షరాలు కనిపించటంలేదు.

ప్రక్కగదిలోంచి తండ్రిమాటలు వినిపించటంలేదు.

రాజ్యం కండ్లు పుస్తకంలో అచ్చుపడ్డాయి.

చదవటానికి అక్షరాలు వెతుక్కున్నాడు కొంతసేపు.

కనిపించని అక్షరాలల్లో కనిపిస్తున్న కండ్లను చూస్తున్నాడు.

ఆరాటపడ్తున్న మనసుతో.

అలసట చెందిన కండ్లతో.

"చామన ఛాయ రాజ్యం ఛాయ తన చెంత వుంటే ఎంత సుఖం తనకు!" అనుకున్నాడు.

మనసు పవిత్రత చూడ చేతకాని రాజ్యం పక్షపాతం మీద విసుగు పుట్టింది.

మూడు నెలలు పోయి వారం రోజుల్లో పడింది 'పెండ్లి-'

ఒక సాయంత్రం షాపింగ్‌కు వచ్చింది రాజ్యం.

షికారుకు బయలుదేరిన సేనాని ఆగి ఆగి చూశాడు.

ఆమె చూడటం లేదు.

ఆమె దారుల్లో చెట్టుక్రింద చీకట్లో నిల్చున్నాడు.

చీకట్లో నిల్చున్న సేనానికి ఒక నాటి సాయంత్రం మార్నింగ్ వస్తానన్న మిత్రుడు కనిపించాడు.

కదలకుండా నిల్చొని చూస్తున్నాడు.

మిత్రుడు వెళ్ళి పోయాడు.

రాజ్యం వస్తోంది.

ఆమెకెదురుగా తలవంచుకొని నడిచాడు సేనాని చీకట్లోంచి వెలుగులోకి. రాజ్యం దగ్గర పడుతున్నకొద్దీ మాట్లాడాలనే తాపత్రయం ఎక్కువైంది

రాజ్యమే మాట్లాడింది.

"కొంచెం ఆగరాదు—" అంది మొదలు.

'ప్రిస్టేజి - అగకపోతే-' అనుకున్నాడు.

'శయవడి వెళ్ళిపోయాడనుకుంటుంది కాబోలు ఆగమంటే-!.

అందుకనే ఆగాడు.

ఆగి అన్నాడు- "తాంబూలాలు ఎప్పుడో పుచ్చుకున్నారటగా-"

"ఆఁ - పుచ్చుకున్నారు. ఇంజనీరు, కట్నం లేకుండా-" అదో తమాషాగా అంది రాజ్యం,

'కట్నం ?'

అదేంటో అంతవరకు తెలియదు.

'తెలియనట్లు నటిస్తానేఁ ?"

"ఏమిటో అర్థమయ్యేట్లు చెప్పెయ్యరాదు!" యీసారి కోపంతో అన్నాడు సేనాని.

"మీనాన వదినేలు అడిగారు."

"ఎందుకు —?"

"ఎందుకేమిటిః మార్కెట్‌లోనీకర అదియిప్పుడు-"

పచ్చిఅబద్ధం. అదేంటో, అసలు నాకే కాదు ఆ యింట్లోకూడా తెలియదు మా వంశంలోనే లేదు—" అపేశాడ్డాడు సేనాని.

'నువ్వు బాగా పెరిగిన తరువాత తెలిసిందిలే—!' పెదాలమీద నవ్వుతెచ్చుకొని పోయింది రాజ్యం గుండెల్లో అగ్నిజ్వాలల్ని దాచుకొని,

అదే చికరఆరోజు చీపురుముందు పురుగుల మధ్యకూర్చున్నాడు సేనాని,

పుస్తకంలో అక్షరాలు కనిపిస్తున్నాయి.

మెదడులో ఆలోచనలు తిరుగుతున్నాయి.

అంతర్మాత్రి తండ్రిని నిలదీసి అడిగాడు—

అతను అరుగుతుంది అతనికి తెలియదు

ఈహించలేని అదుపుపాటుతో అరుగుతున్నాడు.

సుభిత గీతి

శ్రీరావెళ్ళవెంకట్రామారావు.

సుస్నేహ మధుపూర్ణ
సుందరమ్మౌ పాత్ర
విషకలిత మొసరించి
విసరు నీలోకాన
మానవునిగా నేను
మనలేను, మనలేను

కాకోల విషతుల్య
కామందకీ సార
హేమ దండము గాంచి
ఎగిరి పడునీజగతి
మానవునిగా నేను
మనలేను, మనలేను

ఆనంద రసభావ
నారామ సీమలన్
పాళవికతా రూప
పదము లుంచెడి చోట
మానవునిగా నేను
మనలేను, మనలేను

అసుర కామనలతో
ఉసురులన్ బలిగొనుచు
పసదొరగి చరియంచు
కసటు మూకలలోన
మానవునిగా నేను
మనలేను, మనలేను

మసుగడలకీ యెడల
పెను యిడుములను గూర్చు
ఎడలేని ఇరులమొన
కొడవడిన పుడమిలో
మానవునిగా నేను
మనలేను, మనలేను

మానవోద్దిష్టమౌ
మాయలు కబళించు
ఈర్ష్యానల ద్వేష
వికట తాండవ ధరణి
మానవునిగా నేను
మనలేను, మనలేను

కపట కల్లోలినీ
మకుటమై రాజిల్లు
పటుల పరివారముల
పటునిలయమగు భువిని
మానవునిగా నేను
మనలేను, మనలేను.

హేరాళ సంకల్ప
హింసారిరింసలకు
కడుప్రమ్గి తలయొగ్గి
పడియుండగా లేను
తుదిశ్వాస విడువరకు
ఎదు రొడ్డి గెల్చెదను.
ఆనాడు వికసించు
నమరమగు మానవత
సరలోక మొక దివ్య
సుర మందిరము గాగ
మానిసిగ తుది విజయ
మంది విలుతును లెమ్ము !

ఆగడియ కోసమే
అంతులేని నిరీక్ష
అలవిగాని బుభుక్ష
అహరహము నాదీక్ష
సల్లలిత సంభరిత
సదయులిక రారండు !

తప్తమై పెల్లుబుకు
గుప్త మానస జ్వాల
దీప్తి నలుగడలందు
తేజ మొసగును లెండు !
నరులార ! ఘనులార !
పురిగొల్పుకొని రండు !
చపల నుగ్గొనరించి
ఉరిత్రాడులను త్రెంచి
ధరనేలు తరుణమని
తరలి రారండోయి !
సల్లలిత సంభరిత
జనులార ! లెండోయి !

ఇక ఆ కథ అంతే

రచయిత:
శ్రీ మహీధర రామమోహనరావు
వెల. 75 నయాపైసలు
ప్రచురణ,
అవంతి ప్రచురణలు,
434A-27 ప్రకాశ్ నగర్,
విజయవాడ-2

గ్రంథ సమీక్ష

యుగసంధిలో మధ్యతరగతి మహిళల జీవితగాథ

రచన ఎందుకోసం? అని ప్రశ్నించుకుంటే కేవలం అలోకికానందం కోసమని కొందరు చెబుతారు. సమాజంలోని చెత్తను చెదారాన్ని తూర్పార పట్టడంకోసం, కాలుష్యాన్ని ప్రక్షాళించడంకోసం దురన్యాయాలను అక్రమాలను ప్రతిఘటించడానికి సామాజిక జీవిత చైతన్యానికి బాటలు వేయడంకోసమని ఆధునిక అభ్యుదయ వాదులు భావిస్తారు.

అవాస్తవిక కల్పనాసాహిత్యంలో మత్తుగా మగతగా జోగుకూ ఉహాలోకాల్లోని ప్రేయసిని స్మరించుకొన్నంత రచన అని తిరోగమన వాదులు భావిస్తే, వర్తమాన సాంఘిక జీవితంలోని మంచి చెడుగులు, లోపాలోపాలను బయటికీడ్చి సమాజాభివృద్ధికి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించ గలిగిందే రచన అని పురోగమనవాదుల భావన.

అంతేకాదు. మనిషిలోని మంచితనాన్ని పెంచడానికి దుష్టవిషయాలమీద ద్వేషంకల్పించి మంచిపై మమకారాన్ని పెంచడంకూడా రచయిత ప్రధాన కర్తవ్యంగా నేటి అభ్యుదయవాదులు భావిస్తారు.

ప్రధానంగా ఆ లక్ష్య సాధనలో వారు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. సాంఘిక జీవితాన్ని చారిత్రకదృష్టితో పరిశీలించడానికి బహుముఖాలుగా కృషి సాగిస్తున్నారు.

ఇలాంటి చారిత్రక దృష్టిలో సాంఘిక జీవితాన్ని చిత్రించగల బహుకొద్దిమంది నవలా కారులలో మహీధర రామమోహనరావుగారు ఒకరనడం అత్యుక్తి ఎంతమాత్రమూ కాదు జాతిజీవితంలోని ఒక మహత్తర పరివర్తన దశకు, 'భూమికోసం, భుక్తికోసం, దాస్యవిముక్తికోసం' గడచిన దశాబ్దాంన్నర క్రితం తెలంగాణా, తెలుగుజాతి పాగిందిన జీవన్మరణ పోరాటాన్ని బహుముఖ ప్రతిభతో చిత్రించి, తన లక్ష్యసాధనలో శ్రీ రామమోహనరావు లబ్ధప్రతిష్ఠుడైనాడనడానికి ఆయన కలంనుండి వెలువడిన 'మృత్యువు నీడల్లో' 'ఓనమాలు' నవలలే తార్కాణం.

సమాజాన్వయరూప చిత్రణే నవలలో ప్రాధాన్యం వహిస్తుందని అంగీకరించినప్పుడు నవలలోని పాత్రల చిత్రణద్వారా సమాజంయొక్క ముఖ్య లక్షణాలు పాఠకుని మనో నేత్రముందు కనిపించాలి. ఆ విధంగా మొత్తం సమాజం యొక్క స్వరూపం స్థూలంగా అసమగ్రంగానైనా చిత్రింపబడాలి. ఆ పని చేయని నాడు అది నవల అనిపించుకోదు,

ఈనాటి సామాజిక జీవితం కొంతవరకు పృద్ధి పొందుతూ వుంది. విధవ చెవులవెనక్కు ముసుగు తోసుకుంటూ జీవితం గడపనకపోతే - లోపల ఎంతకుళ్ళు యేడ్చినా - బయట యిదితప్పుఅనేవారు కనిపించడం బహు అరుదు.

అలాగే చదువుకున్న ఆడది. సంపాదించే ఆడది మగదికిలోంగి ఉండడనే భావాలు అభ్యుదయ వాదుల మనుకొనే వారిలో సహితం అపోహలు కలిగిస్తూన్నా చాలామంది ఆడవాళ్ళు చదువుకొంటున్నారు. ఉద్యోగాలు చేస్తూనే ఉన్నారు.

ఈ ఉద్యోగాలుచేసే భార్యల విషయంలో భర్తల మన స్తత్వం ఎలాఉంటుందనేది ఒక చిక్కుప్రశ్నగానే మిగిలిపోయింది. విద్యావతిని వివాహమాడగోరే యువకుడు సైతం తమ భార్యలు ఉద్యోగం చేయడంలో తటపటాయిస్తున్నారు. ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్న వాండ్లయినా ఆడదానిపై అనుమానం పుడుషసింహాలనుపట్టి పల్లారుస్తుంది. దానితో రాట్లు పాట్లు, తిట్లు ప్రారంభమై తమ జీవితాన్ని నరకసదృశంగా చేసుకొనే విద్యావంతులూ ఉన్నారు. ఈ నరకాన్ని ఇక భరించలేమని ఆడది భావించిన ఆ క్షణినుండి బయటపడి, బాధా విముక్తురాలు గావడానికి ఈనాటి గృహిణి ఎంతో సాహసం ప్రదర్శించాలి

ఇలాంటి దంపతులే రామమోహనరావుగారి 'ఇక ఆ కథ అంతే' అనే చిన్న నవలలోని రాజ్యలక్ష్మి ప్రభాకరాలు - వీరిద్దరూ నేటిమధ్యతరగతి మనుషులకు దాదాపు ప్రతిబింబాలను కోవచ్చు.

ఇల్లు గడిచే గత్యంతరం గానక గ్రామ సేవికగా ఉద్యోగం చేపట్టిన రాజ్యలక్ష్మి విధి నిర్వహణానంతరం రాత్రికి ఇంటికి చేరిన మగడు ఆమెకు ఎన్ని రంకులు కట్టినా, నయాపైసా సంపాదించలేని అరజ్జి విడిచిపెట్టి తనదారికానుచూచుకోగలననే ధీమా ఆమెకుగాని. అలా చూచుకొంటుందేమోననే భయం ఆ భర్తకుగాని లేదు ఆ భార్యామణి అలావెదిరించినా ఆ భర్త లక్ష్యంచేయడు. పంచెదులిపి తుణాన వేసుకొని బజారువెళతాడు, దాంతో గుడ్లప్పగించి చూడడంమినాయీ రాజ్యలక్ష్మిలు చేయగలిగింది ఇకేమీలేదు

రేపటి సంగతి యేమోగానీ ఇదే నేటి వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. సాంఘిక జీవితాన్ని చారిత్రకదృష్టితో పరిశీలించడానికి బహుముఖాలుగా కృషి సాగిస్తున్నారు.

ఇలాంటి దంపతులే రామమోహనరావుగారి 'ఇక ఆ కథ అంతే' అనే చిన్న నవలలోని రాజ్యలక్ష్మి ప్రభాకరాలు - వీరిద్